



## ఈ అవార్డ్ మన బాధ్యతను మరింత పెంచింది : మంత్రి పువ్వాడ



**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 3(విజయంన్యూస్):** స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయ స్థాయి అవార్డులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ,అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నుండి నిన్న ఢిల్లీలో స్వచ్ఛ భారత్ గ్రామీణ విభవంగాలో ఓడీఎఫ్ ప్లస్ సాధించినందుకు గాను అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ నేడు హైద్రాబాద్ లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని తన అధికారిక నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ ను మంత్రి పువ్వాడ శాలువాతో సత్కరించారు. సిఎం కెసిఆర్ ఆలోచనా పథంలో పని చేస్తూ, ఇదే స్పూర్తిని కొనసాగించి, దేశానికే ఆదర్శంగా నిలపాలని, అన్ని రంగాల్లో ఇప్పటికే అగ్రగామిగా ఉన్నామని, ఈ అవార్డు తో మన బాధ్యత పెరిగిందని ఇలానే మరింత సమున్నతంగా తీర్చిదిద్దాలని మంత్రి పువ్వాడ ఆకాంక్షించారు.





- వాడవాడల వేడుకలు.. ఆటపాటలతో దూమ్ దామ్ సందడ్లు
- వేలాది మంది తరలివచ్చిన మహిళలు
- హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ దంపతులు
- ముగిసిన బతుకమ్మ వేడుకలు

# సంబురంగా.. సద్దుల బతుకమ్మ..

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 3(విజయంన్యూస్):** ఖమ్మం జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడకలు సోమవారం చివరి రోజు వైభవంగా జరిగాయి. రోజుల పాటు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్న ప్రజలు చివరి రోజు అనగా 9వ రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించాల్సి ఉండగా, ఆ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసి, ర్యాలీ ద్వారా సెంటర్ల వద్దకు తీసుకొచ్చి ఒక వద్ద పెర్చి చుట్టు తిరిగి చప్పట్లతో, కోలాటాలతో ఆటపాటలతో సండి చేశారు. 9 రోజుల పాటు పూజలు చేసిన మహిళలు, యువతులు, చిన్నారులు చివరి రోజున బతుకమ్మకు పూజలు చేశారు. అనంతరం ఆయా చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు. ఖమ్మం నగరంలోని మున్నేరు వద్ద బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, అక్కడ సంబరాలు చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా మహిళలతో నిండిపోయింది. ఎక్కడి వారే అక్కడ కోలాటమాడుతూ సంబురాలు చేశారు. పూజలు చేశారు.

చల్లంగా చూడాలని వేడుకున్నారు. బతుకమ్మకు బైబై బతుకమ్మ అంటూ టాటా చెప్పేశారు. వచ్చే ఏడాది కలుసుకుందామని టాటా చెప్పారు.

**బతుకమ్మ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే, ఎంపీలు**

సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతుండగా ఈ వేడుకలను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఖమ్మం నగరంలో జరిగిన వేడుకలను ఆయన ప్రారంభించగా,

- మిగతా 2లో



## కొలిచిన భక్తులకు కొంగు బంగారం
# శ్రీ కోటమైసమ్మ తల్లి

- తెలంగాణలో ప్రసిద్దిగాంచిన రెండవ జాతర
- అమ్మవారిని దర్శించుకోనున్న వేలాది మంది భక్తులు
- నేటి నుండి ప్రారంభ కానున్న శ్రీకోటమైసమ్మ తల్లి జాతర

**కామేపల్లి అక్టోబర్ 03 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అమ్మవారి జాతరలో మేడారం జాతర తర్వాత రెండో పెద్ద జాతరగా ప్రసిద్దిగాంచిన శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర. ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర బుధవారం నుండి భక్తులను కనువిందు చేయబోతోంది.



ప్రతిఏటాదసరా పండుగను పురస్కరించుకొని జరిగే శరన్నవరాత్రుల ఉత్సవాలను ఇక్కడ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపేందుకు ఆలయ కమిటీ ముమ్మర ఏర్పాట్లు పూర్తిచేసింది. కొలిచిన వారికి కొంగు బంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధికెక్కిన కోటమైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు బుధవారం నుంచి మొదలు కానున్నాయి. సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామంలో కొలువైన కోటమైసమ్మ అమ్మవారి జాతర ఏటా విజయదశమికి ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు శ్రీ కోటమైసమ్మతల్లి వివిధ ఆలంకారాలతో భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక పూజలను అందుకుంటుంది.

- మిగతా 2లో

## దళితబంధు యూనిట్లను త్వరగా
# గ్రౌండింగ్ చేయండి

- కోర్ కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్
- అధికారులకు ఆదేశం

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 3(విజయంన్యూస్):** దళితబంధు మంజూరులో ఇంకనూ గ్రౌండింగ్ కాని యూనిట్లను



త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ దళితబంధు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు.

- మిగతా 2లో

## కొలిచిన భక్తులకు కొంగు బంగారం

# శ్రీ కోటమైసమ్మ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్, వరంగల్, నల్గండ, ఉభయగోదావరి, కఅష్ణా తదితర జిల్లాల నుంచి సుమారు లక్ష మందిపైగా భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు. వాహన పూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి. ఏటా వేల సంఖ్యలో నూతన, పాతవాహన దారులు కుటుంబ సమేతంగా ఇక్కడకు తరలివచ్చి వాహన పూజలు జరుపుకుంటారు.

**అమ్మవారి దేవాలయం వెలసిన తీరు పురాణం ఇలా చెబుతోంది.....**

ఉసిరికాయలపల్లిఉన్న ప్రాంతంలో వందల సంవత్సరాల కిందట దట్ట మైన అడవి కమ్ముకొని ఉండేది. ఆ ప్రాంతపు ప్రజలు పశువులను అడవికి మేతకు తీసుకొని వెళ్లేవారు. ఐతే ఇక్కడ పెద్దపులులు ఎక్కువ సంఖ్యలో సంచరిస్తూ పశు వు లపై, కాపరులపై దాడులు చేస్తుండేవి. వాటి భారి నుంచి తమను



రక్షించాలని పశువుల కాపరులు భగవంతుణ్ణి వేడుకున్నారు. అమ్మవారు ఓ మహిళ రూపంలో వారికి దర్శనమిచ్చి వారు కోరిన కోరికలు నెరవేరుస్తానని మాట ఇచ్చింది. అదే రోజు రాత్రి ఒక పశువుల కాపరికి మహిళ రూపంలో అమ్మవారు కలలోకి దర్శినమిచ్చింది. ఈ ప్రాంతంలో నాకు ఒక (చిన్నపాటి దేవాలయం నిర్మించి అందులో నన్ను కొలువుంచితే ఈ ప్రాంతానికి రక్షణగా ఉంటానుని చెప్పి అదృశ్యయమైంది. దీంతో ఆ కాపరులు తెల్లవార్ నుండే కోట పనులు మొదలు పెట్టి పూర్తి చేశారు. ఇందులో ఓ మహిళా రూపంలో ప్రతిమను ఏర్పాటు చేసి కోటమైసమ్మ అమ్మవారిగా నామకరణం చేశారు. ఈ కోట నిర్మించిన సమీపంలో ఒక బావి ఉండేది. ఆ ప్రాంతవాసులు ఈ బావి నీటిని అన్నింటికీ ఉపయోగించుకునేవారు. కానీ ఆ నీళ్ళు దుర్వాసన వెదజల్లుతూ తాగటానికి పనికి వచ్చేవి కాదు. ఎందుకంటే ఈ బావిలో ముక్కోటి దేవతలు నిత్యం



జలకాలు చేసేవారు. రామచంద్రయ్య అనే పటేలులు ఆ మార్గం గుండా వెళు తుంటే బ్రిటీష్ వారు వెంబడించారు. వారి నుండి తమను రక్షింపచేస్తే కోట ఉన్న ప్రాంతంలో అమ్మవారికి గుడినీ కట్టిస్తామని మొక్కుకొని పక్కనే ఉన్న ఇప్పచెట్టు సొరంగరంలో దాక్కున్నారు. ఐతే అమ్మవారు బ్రిటీష్ వారి నుంచి కాపాడింది. వారు మొక్కుకున్న మాట ప్రకారం అక్కడ బమ్మల నర్సయ్య అనే శిల్పితో అమ్మవారి అమ్మవారి ప్రతిమను తయారు చేయించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న కైలాసనాధుని, పంచముఖాంజనేయస్వామి విగ్రహాలను చెక్కించి ఆలయం నిర్మించి ప్రతిష్టించారు. ...వాటి నుంచి ప్రతీ విజయదశమికీ అక్కడ దేవినవరాత్రులను నిర్వహించటం అనవాయితీ.అప్పటి నుంచి ఉపరికాయలపల్లి కోటమైసమ్మ జాతర దినాదినాభివఅద్ధి చెందుతోంది. వాటి నుంచి నేటి వరకు నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రశాంతంగా జరుగుతాయి.

**ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు...**

శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న పలు దేవతామూర్తుల విగ్రహాలను దర్శించుకున్న అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకోవటం సంప్రదాయం ఇక్కడ ఏర్పాటు చేసిన పంచముఖాంజనేయస్వామి, కైలాసనాదుడు, విగ్నేశ్వర స్వామి, సరస్వతీ అమ్మవారు తదితర దేవతా విగ్రహాలు ప్రత్యేకఆకర్షణగా నిలుస్తాయి.

**దేవాదాయశాఖ అధ్వరంలో ఏర్పాట్లు పూర్తి ........**

దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కోట మైసమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్ల పూర్తి చేసినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు దేవస్థాన చైర్మన్ దంపతులు డాక్టర్ పట్టాభి రామారావు – విజయలక్ష్మి , ఈవో వేణుగోపాల్ భక్తులకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు సుమారు లక్షమందికి పైగా భక్తులు హాజరుకానున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**భక్తులను అలరింపచేయనున్న వినోదం....**

జాతరను పుష్కరించుకోని ప్రతి ఏడాదీ ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేక వినోదపు వాతావరణం సంతరించుకుంటుంది. జాతరలో ఏర్పాటు చేసేజాయింట్ వీల్స్ ఇక్కడి ప్రత్యేకం.చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా రంగులరాట్నాల మీద కుటుంబ సమేతంగా ఆనందాన్ని ఆస్వాది స్తారు. ఈ ఏడాది ఇంకా కొన్ని ప్రత్యేకమైన వినోదపు యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్ వీల్స్ నిర్వాహకులు తెలిపారు.ఇప్పటికే మూడు రకాల జాయింటివీల్స్, కొలంబస్, రైలికెస్, స్కార్పియోరేస్,మినీ ట్రైన్, బ్రేక్ డ్యాన్స్, సాలంబో, డ్రాగన్ స్టవ్. రంగుల రాట్నం, కార్తీక్, ధూంబైక్ తో పాటు సర్కస్, సక్కుబాయి రికార్డింగ్ డ్యాన్స్ వంటి వివిధ రకాల ప్రదర్శనలు చూపరులను అక్కట్టుకునే నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు.....**

ఈ ఏడాది జాతరకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ఖమ్మం సిపి విష్ణువారియర్ ఆదేశాల మేరకు ఏసిపి బస్వారెడ్డి పర్యవేక్షణలో సిఐ ఆరీప్ ఆలీఖాన్, స్థానిక ఎస్ ఐ కుషు కుమార్ అద్వర్యలో పలువురు ఎస్సైలతో పాటు 200 మంది పోలీస్ సిబ్బందితో జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ బందోభస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయాల్లో చోరీలు, చైన్స్నాచింగ్ లాంటి సంఘటనలు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చె భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా ట్రాపిక్ నియంత్రణ చేపట్టినట్లు తెలిపారు. ఆలయానికి చేరుకొనే భక్తులకు



దూరంగా వాహనాలు నిలుపుకొనేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు పరిమితమైన వేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలు జరగకుండా బాధ్యత వహించాలని సూచించారు. పర్యవేక్షిస్తున్న పోలీస్ సిబ్బందికి భక్తులు సహకరించాలని కోరారు.

# సంబురంగా సద్దుల బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ రావు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వేరువేరుగా హాజరై సంబరాలు చేశారు. వారు కూడా కోలాటమాడారు. చపట్ల వేస్తూ సందడి చేశారు. ఇక కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ దంపతులు బతుకమ్మ వేడుకల్లో హాజరైయ్యారు. అలాగే పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాదయాత్ర చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.

**నేలకొండపల్లి మండలంలో**

తెలంగాణ ఖ్యాతి ని విశ్వ వ్యాప్తం చేసిన పండుగ బతుకమ్మ పండుగ అని మాజీ మంత్రి తనయుడు తుమ్మల యుగేందర్ తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలంలో జరిగిన బతుకమ్మ సంబరాలను జరుపుకోగా, ముఖ్యఅతిథిగా హాజరైన యుగేందర్ ఈ సందర్భంగ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కరువు కాటకాలు లేకుండా ప్రతి చేను కళకళలాడుతోంది. టీఆర్ఎస్ పార్టీ దేశంలో ప్రభంజనం సృష్టించబోతోంది. దసరా రోజున జమ్మి చెట్టు మీంచి దిగుతున్న ఆయుధం మన కేసీఆర్, కేసీఆర్ నాయకత్వంలో దేశ రాజకీయాల్లో నూతన శకానికి అంకురార్పణ జరగబోతోంది.జాతీయ రాజకీయాల్లో రాణించాలని మన నేత కేసీఆర్ గారిని ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదించాలి.

**సింగారెడ్డిపాలెంలో బతుకమ్మ సంబురం**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో సింగారెడ్డిపాలెం లో సోమవారం రాత్రి 7 గంటలకు మెగా బతుకమ్మ సంబురం వేడుకలను నిర్వహించగా, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరైయ్యారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయల ప్రతీక పూలతో జరిపే అతిపెద్ద పండుగ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ అడారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, పాలేరు









నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నేలకొండపల్లి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి రెడ్డిమల్ల బాబు రెడ్డి, సోడిపొంగు వెంకన్న,చెరుకు రంగయ్య,మెట్టెల నాగేశ్వరావు,బోయినపల్లి శీను,కోమనబోయిన పరశురాం, సోమన బోయిన వెంకన్న,మావిడి సుభద్ర దేశ బోయిన బుచ్చయ్య, మేకల శీను,అనంతు సత్యనారాయణ,కొండ బాల రాంబాబు,యడవెల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, పగిడిమర్రి అజయ్,ధనావత్ సంతోష్,బాలాజీ,వీరబాబు, మేకల శీను,కుమ్మరి కుంట్ల పుల్లయ్య,యార్లగడ్డ నాగరాజు, కాసాని సతీష్,రాచకొండ అయ్యప్ప,ఉన్నం వెంకటేశ్వర్లు, యాకుబ్,తదితరులు పాల్గొన్నారు

**పాలేరులో ఘనంగా వేడుకలు**

పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రతి గ్రామంలో జరుగుతున్న బతుకమ్మం సంబరాలకు హాజరై కోలాటమేశారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మహిళలతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ప్రజాప్రతినిధులు హజారైయ్యరు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యుట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

VTV VijayamTV

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# అందరి చూపు.. మునుగోడు వైపు..!

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో అన్ని పార్టీల్లో చలనం
- ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్
- అభ్యర్థి వేటలో టీఆర్ఎస్
- రాజగోపాల్ పేరును ఖారారు చేయని బీజేపీ
- ఆసక్తికరంగా మారనున్న మునుగోడు రాజకీయం

**(ఖమ్మంప్రతినిధి- విజయంన్యూస్):** అందరు ఊహించినదే జరిగింది.. అతి కొద్ది రోజుల్లోనే ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అవుతుందని భావించినట్లుగానే సీఈసీ ఉప ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికితోపాటు విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరు మునుగోడు వైపు చూసే పరిస్థితి ఏర్పడింది. జజనరల్ ఎన్నికల కంటే కొద్ది రోజుల ముందు వస్తున్న ఈ ఎన్నికలను అన్ని పార్టీలు రెపరెండంగా భావిస్తున్నాయి. రాబోయే ఎన్నికలకు ఇది సెమిఫైనల్ గా భావిస్తున్న ప్రధాన పార్టీలు అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. కచ్చితంగా ఈ ఎన్నికల్లో గెలిచితీరాలని అనుకుంటున్న ప్రధాన పార్టీలకు మునుగోడు చాలెంజ్ కానుంది. దీంతో గత నాలుగు నెలల ముందు నుంచే ప్రధాన పార్టీలు టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మునుగోడుపై దృష్టి సారించాయి. మునుగోడులో మూడు నెలల ముందు నుంచే రాజకీయ హడాహుడి చేసిన ఆ పార్టీలు ఇప్పటికే ప్రతి మండలానికి, ప్రతి బూత్ లకు ఇంచార్జ లను నియమించింది. అలాగే ఎమ్మెల్యే, ఎంపీలు, ఆ స్థాయి నాయకులను ఆయా మండలాలకు, క్లస్టర్లకు ఇన్ చార్జ్ లను నియమించింది. ఇదిలా ఉండగా బీజేపీ మాత్రం నేరుగా మునుగోడు కేంద్ర మంత్రులను రంంలోకి దింపడంతో మునుగోడు ఉప ఎన్నిక చాలా ఉత్కంఠగా మారేఅవకాశం ఉంది.

### ముందే అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్

ఉప ఎన్నికలైనా, సాధాహరణ ఎన్నికలైనా అభ్యర్థుల ఎంపిక విషయంలో కిలోమీటర్ల దూరంలో ఉండే కాంగ్రెస్ ఈ సారి కూతవేటు దూరంగానే ఉంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో చివరి గంట వరకు నాన్చుడు దొరణి అవలంభించే కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీల కంటే ముందుగానే నోటిఫికేషన్ రాక ముందు అభ్యర్థిని ప్రకటించి అందర్ని అశ్చర్యపరిచింది. అంతే కాకుండా జిల్లా స్థాయి నాయకులను అన్ని బూతులకు ఇంచార్జ్ లుగా నియమించింది. గ్రామస్థాయిలో కమిటీలను బలోపేతం చేసింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ముఖ్యమైన నాయకత్వం మొత్తం మునుగోడుల పర్యటిస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి తీరాలని భావిస్తున్న కాంగ్రెస్ అందుకు తగ్గట్లుగానే అడుగులు వేస్తోంది. ప్రధాన నాయకత్వం బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారో అదే చెబుతున్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో...ఏం చేయబోతుందో చెబుతున్నారు. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ సర్వం సిద్ధమైందనే చెప్పాలి. తన సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

### కూతకూయని గులాబీ పార్టీ

మునుగోడులో బలంగా ఉన్న ప్రధాన పార్టీలో గులాబీ పార్టీ ఒక్కటి. 2014 ఎన్నికల్లో గెలిచిన టీఆర్ఎస్, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓడిపోయింది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ కావడం, నల్గొండ జిల్లాలో ఏ ఉప ఎన్నిక వచ్చిన టీఆర్ఎస్ గెలవడం అనువాయితీగా మారింది. దీంతో మునుగోడు ఉప ఎన్నిక కుడా ఆపార్టీకి సవాల్ గా మారింది. రాబోయే ఎన్నికలకు ఈ ఎన్నిక సెమిఫైనల్ కావడంతో టీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించాలన్న, సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో రాణించాలన్న మునుగోడు ఉప ఎన్నిక ల్లో విజయం సాధించడం చాలా అవసరం. అందుకే టీఆర్ ఎస్ పార్టీ అచితూచి అడుగులు వేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఏ ఉప ఎన్నిక వచ్చిన, సాధాహరణ ఎన్నికలు వచ్చిన అభ్యర్థులను ముందుగానే ప్రకటించే సీఎం కేసీఆర్ ఈ సారి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వెయిటింగ్ చేశారంటే కొంత ఆలోచించాల్సిందే. అయితే ఉప ఎన్నికకు సంబంధించిన ప్రచారం విషయంలో మాత్రం చాలా దూకుడుగా వెళ్తోంది. ఏ ఉప ఎన్నికకు లేనంతగా సీఎం కేసీఆర్ మునుగోడు కు ఇప్పటికే రెండు సార్లు పర్యటన చేయండం, బహిరంగా సభను నిర్వహించడం, అద్భుతంగా




వరాలు కురిపించడం, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని ఇంచార్జ లుగా నియమించడం జరిగింది. ప్రతి రోజు అక్కడ ఎన్నికల ప్రచారం చేస్తూనే ఉన్నారు.

### రాజగోపాల్ రెడ్డికేనా..? బీజేపీ పార్టీ ఏం చేస్తోంది.

మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ పార్టీకి సవాల్ గా మారింది. త్రిబుల్ ఆర్ గా అసెంబ్లీలో ఉన్న సమయంలో మరో ఆర్ జతచేరేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు రాజీనామా చేసి బీజేపీలో చేరగా అనివార్యమైన ఈ ఉప ఎన్నికను బీజేపీ రెపరెండంగా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే బీజేపీ అన్ని ప్రయత్నాలు చేసే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తుండగా, కేంద్రమంత్రులు, జాతీయ స్థాయి నాయకులు, రాష్ట్ర నాయకత్వం పర్యటించి మునుగోడు ప్రజలకు భరోసానిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా విజయం సాధించి, ఆ పదవికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలోచేరిన కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఉప ఎన్నికకు అభ్యర్థిగా ఆ పార్టీ ప్రకటిస్తుందా..? అంటే ఏమో అనే విధంగా సమాధానాలు వస్తున్నాయి. అభ్యర్థి ఉన్నప్పటికి బీజేపీ పార్టీ ఇప్పటి వరకు ప్రకటించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి ఈ మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నిక కచ్చితంగా రెపరెండంగానే భావించే అవకాశం ఉంది. అయితే ప్రజలు ఏ పార్టీని అదరిస్తారో..? ఏ అభ్యర్థిని గెలిపిస్తారో చూడాలి.

---

# మోగిన మునుగోడు ఉప ఎన్నిక నగారా

- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సీఈసీ
- ఈనెల 7న నోటిఫికేషన్
- నవంబర్ 3న పోలింగ్, 6న కౌంటింగ్

**(ఖమ్మం ప్రతినిధి- విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మరో ఉప ఎన్నికకు నగారా మోగింది.. మునుగోడు అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది.. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం6 రాష్ట్రాల్లోని ఖాళీ అయిన 7 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికను నిర్వహించేందుకు సీఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడుతో పాటు మహరాష్ట్ర లోని అందేరి, బీహార్ లోని మోక్కమ్మ, గొపలంజి, హార్యానలోని అడేంపూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోల గోక్రాంత, ఓడిస్సాలోని దంగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక షెడ్యూల్ ను సీఈసీ విడుదల చేసింది. ఆయా రాష్ట్రాల్లో షెడ్యూల్ ప్రకటన అనంతరం ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. షెడ్యూల్ ఇలా అక్టోబర్ 7న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు సీఈసీ ప్రకటించింది. అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని,ఈనెల 14న




నామినేషన్లకు అఖరి గడువు అని ప్రకటించింది. 15న నామినేషన్ల పరిశీలన, 17 వరకు విత్ డ్రాలకు అవకాశం కల్పించింది. నవంబర్ 3న పోలింగ్, 6న కౌంటింగ్ , 8న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు సీఈసీ ప్రకటించింది. మునుగోడు ఉప ఎందుకు తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడులో ఉప ఎన్నిక కు సీఈసీ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకు శాసనసభ్యుడిగా పనిచేసిన కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

---

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

- మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి అక్టోబర్03 (విజయం న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్



కామేపల్లి మండలం మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. సోమ వారం కొమ్మినేపల్లి - బొద్రాయి సెంటర్లో, వివిధ మండపాలలో ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో సద్దుల బతుకమ్మ, శ్రీ దుర్గా దేవి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బండి ఉపేందర్ , ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్, ధరావతు లాలు నాయక్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రబ్బానీ పాషా, దేరంగుల తిరపయ్య బండి లక్ష్మీనర్సు, చల్లా సులేమాన్ చల్లా నరేష్, బోనపల్లి మల్లయ్య పల్లె ఉపేందర్ బండారి సతీష్ దంతాల ఉప్పలి, చల్లా రమేష్ మేకపోతుల నరేష్ టిఆర్ఎస్ మండల యువజన నాయకులు మేకల లక్ష్మీనారాయణ, మత్స్య శాఖ సభ్యులు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# మహిళలపై వేధింపులను అరికట్టటంలో షీటీమ్స్ సక్సెస్

## అది ఒక బలమైన సాధనంగా జిల్లాలో పని చేస్తున్నాయి

## పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 3(విజయంన్యూస్):** మహిళలపై వేధింపులను అరికట్టటంలో షీటీమ్స్ ఒక బలమైన సాధనంగా జిల్లాలో పని చేస్తున్నాయని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మహిళలకు, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు సెప్టెంబర్ నెలలో తీసుకున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ లో షీటీమ్ బృందాలతో పోలీస్ కమిషనర్ ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తుల ఆలోచనల్లో, దృక్పథంలో మార్పు తీసుకురావటానికి షీటీమ్స్ చొరవ తీసుకొని వినూత్న కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.

తొలిసారి నేరం చేస్తూ పట్టుబడిన వారికి ప్రొఫెషనల్ కౌన్సెలర్లతో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారని, ఆ తర్వాత నిర్దిష్టకాలం ఆ వ్యక్తులపై పర్యవేక్షణ ఉంటుంది. మళ్లీ నేరాలకు పాల్పడితే వారిపై నిర్భయ తదితర చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. డయల్ 100, వాట్సాప్, హ్యాక్ఐ యాప్, ఫేస్‌బుక్, ఈమెయిల్, ట్విట్టర్, క్యూఆర్ కోడ్, షీటీమ్స్ వెబ్‌సైట్ రూపాల్లో షీటీమ్స్ సేవలు, సైబర్ నేరాలను నిరోధించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని,అవసరమైన సమయాలలో సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ఇప్పటికే సైబర్ అంబాసిడర్లుగా శిక్షణ పొందిన విద్యార్థులు తమకు స్వయంగా లేదా ఇతర పిల్లలకు ఎదురయ్యే ఆన్‌లైన్ వేధింపులను ఎదుర్కోవటంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

---

# దళితబంధు యూనిట్లను త్వరగా గ్రౌండింగ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంజూరు యూనిట్లకు వంద శాతం మొత్తం వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు, లబ్దిదారులు ఎంపిక చేసిన యూనిట్ల సేకరణకు చర్యలు వేగం చేయాలన్నారు. కార్ యూనిట్ల గ్రౌండింగ్ విషయమై చర్యలు చేపట్టి, ఈ నెల 10 లోగా కనీసం 70 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. గొర్రెల యూనిట్ల విషయమై చర్యలు వేగం చేయాలన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన చింతకాని మండలంలో 3421 మంది లబ్ధిదారుల్లో, ఇప్పటి వరకు 1606 యూనిట్ల గ్రౌండింగ్ చేసినట్లు, 710 యూనిట్ల సేకరణకు ప్రక్రియ ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ వారంలో సేకరణ ప్రక్రియ పూర్తి చేసిన యూనిట్ల గ్రౌండింగ్ లక్ష్యంగా కార్యాచరణ చేసి పూర్తి చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్డేట్ పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ విషయమై అధికారులు పర్యవేక్షణ చేయాలని, లబ్దిదారులకు తగు సూచనలు, సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. యూనిట్ల సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ప్రత్యేక అధికారులు క్రియాశీలకంగా వుండి, గ్రౌండింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జెడ్పి సిఇఓ అప్పారావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు,జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, ఇఇ పీఆర్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

- ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సమావేశంలో వక్తలు
- పలువురు సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

**ఖమ్మం :** సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్లు, ఇళ్ల స్థలాల హామీని అమలు చేయాలని టియుడబ్ల్యూ ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంద్ర శేషు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఖమ్మం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సమావేశం ఆవుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాంనారాయణ, రవీంద్ర శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు ముఖ్యభూమిక పోషించారు.

సుదీర్ఘకాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్య కూడా పరిష్కారం అయ్యిందని, ప్రభుత్వం వెంటనే జీవో ఇచ్చి ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన అనేక ఆందోళన, పోరాటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని అవేధన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం దాడుల నివారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఒత్తడి పెరిగి ఆనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రభుత్వం హెల్త్ కార్డులను మంజూరు చేసి కార్పోరేట్ హాస్పటల్ లో ఉచిత వైద్యం చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన దళిత, గిరిజన బంధు ను ఆయా సామాజిక వర్గాలకు చెందిన జర్నలిస్టులకు వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టులకు అనేక సమస్యలున్నాయని, ఆసమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషీ చేయాలని కోరారు.



**పలువురు జర్నలిస్టులకు సన్మానం....**

జర్నలిస్ట్ వృత్తిలో సుదీర్ఘ కాలం పాటు పని చేస్తున్న సీనియర్ నాయకులు కె. రాం నారాయణ, రవీంద్ర శేషు, శివకు టియుడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు పత్రిక రంగంలో చేసిన సేవలను పలువురు నేతలు కొనియాడారు. ఎందరో జర్నలిస్టులను తయారు చేశారు అని, వారి వృత్తిపట్ల నిబద్ధత, నిజాయితీ అందరికి ఆదర్శ ప్రాయం అని కోనియాడారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, టియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, వేగినాటి మాధవరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు భూపాల్, రమేష్, వాసు, నారాయణ, రామకృష్ణ, మహేందర్, నవీన్, రాజేంద్ర ప్రసాద్, అయ్యప్ప, గోవింద్ నాయకులు వెంకట్రావు, మోహిన్ ద్దున్,నామా పురుషోత్తం, శ్రీనివాసరావు, సిహెచ్ విజయ్, జకీర్, రాంబాబు, కిరణ్, శ్రీనివాసరావు, శ్రీధర్ తదితరలు పాల్గోన్నారు.

# 24న భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**(ఖమ్మం -విజయం న్యూస్):** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఈ నెల 24 న తెలంగాణలోకి ప్రవేశించనున్నదని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ మైనార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో నేటి పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని అన్నారు.జాతి,కుల, మతాల పేరుతో విడగొడుతు విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

ఎనిమిది ఏండ్ల కాలంలో టీఆర్ఎస్ రాష్ట్రాన్ని బీజేపీ దేశాన్నీ దోచుకున్నాయని అన్నారు. దేశ స్వాతంత్రానంతరం దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గాంధీజీ ఇచ్చిన పిలుపు హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిందని అన్నారు. కానీ ఈరోజు ప్రభుత్వాలు భవిష్యత్ తరాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను మొదలుపెట్టి మత చాందసవాదులుగా ప్రజలను విడగొడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, నేటి ప్రభుత్వాల హయాంలో నిత్యవసర



సరుకులు ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. నేటి ప్రభుత్వాల పేరుతో సామాన్య మానవులు బతుకు దెరువుకు అగచాట్లు పడుతున్నారని అన్నారు. వీటన్నింటి నుండి దేశాన్ని విముక్తి చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర పేరిట పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు. ఈ పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జరుగుతుందని అందులో భాగంగా 24 వ తారీఖున తెలంగాణలో ప్రవేశించనున్నదని తెలిపారు. వేలాది సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, డివిజన్ అధ్యక్షులు జాహీర్ మహమ్మద్ సయ్యద్ గౌస్, నగర కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్బాస్, మైనార్టీ నాయకులు ముజాహిద్ ఇబ్రహీం షేక్ జానీ పాషా, వసీం యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఆహాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో అన్నదానం..

- ప్రారంభించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ..

**ఖమ్మంకార్పోరేషన్, అక్టోబర్ 3(విజయంన్యూస్):** అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తూ.. భక్తులకు ఆశీస్సులు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో53,26,18,31,32.వ డివిజన్ లలో నందు కొలువుదీరిన అమ్మవారిని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ దర్శించుకుని ఆశిసులు పొందారు. అనంతరం ఆయా కమిటి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్ , టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మంత్రిగారి పిఎ రవి కిరణ్ కార్పొరేటర్ లు 53వ డివిజన్ పగడాల శ్రీవిద్య మందాడపు లక్ష్మి మనోహర్, డివిజన్ నాయకులు బండారు శ్రీనివాసు, దండగల రాంబాబు, ఈశ్వర్, బబ్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.







# వైఎస్ఆర్ నగర్‌లో గల సద్దుల బతుకమ్మ

- పాల్గొని ఆడపడుచులతో ఆడిపాడిన ఖమ్మం కాంగ్రెస్ పార్టీనగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్

**(ఖమ్మం -విజయం న్యూస్):** సద్దుల బతుకమ్మ సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎనిమిదో డివిజన్లో గల వైయస్సార్ నగర్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి 8వ డివిజన్ లో గల అభివృద్ధి పనులు చురుగ్గా జరగాలని ఖమ్మం కార్పొరేషన్ లో మొదటి డివిజన్ గా ఉండాలని కార్పొరేటర్ లకావత్ సైదులుకు అంతా తోడుగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, రెండో డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రవి, ఎండి మోహిన్, బత్తుల శ్రీను, కోట మహేష్, పుష్ప, జ్యోతి రెడ్డి, నవ్య, దేవరకొండ నాగరాజు గారు తెల్లారి వెంకట్ గారు పుల్లపు గోవర్ధన పాల్గొన్నారు. అనంతరం సుద్దల బతుకమ్మలు తయారు చేసిన వారికి ప్రైజులు అందజేసినారు. అనంతరం ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ కి, మలీదూ వెంకటేశ్వర్లు,కి లకావత్ సైదులుకి 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ గల ఆడపడుచులు సన్మానం చేశారు

# మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**అశ్వాపురం, అక్టోబర్ 03(విజయం న్యూస్):** అశ్వాపురం మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లెలమడుగు, మొండికుంట గ్రామ పంచాయతీల పరిధిలో అత్యంత కన్నులపండుగగా వేడుకలు నిర్వహించడం జరిగింది. స్థానిక గ్రామపంచాయతీ ల సర్పంచ్ లు కోడి కృష్ణవేణి, మర్రి మల్లారెడ్డి భక్తుల సౌకర్యార్థం సౌండ్ సిస్టం, లైటింగ్ ఏర్పాటు చేశారు. మహిళ భక్తులంతా బతుకమ్మలతో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ



పాటలకు ఆడి ,పాడి చిందులు వేస్తూ కోలాటాలతో సందడి చేశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కోడి అమరేందర్ మల్లెల మడుగు, సర్పంచ్ మరి మల్లారెడ్డి మొండికుంట, తమ వ్యాఖ్యానంతో భక్తులను అలరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎస్సై నాగుల్ మీరా, ఉప సర్పంచులు మీడవరపు సుదీర్, చావా వీర రాఘవులు, సొసైటీ డైరెక్టర్ కాసరపాద సందీప్, నరేష్, బేతం రామకృష్ణ,నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, కమటం వెంకన్న, మస్కు శ్రీనివాసరెడ్డి,పాటి మన్మథరెడ్డి ,మామిడి శ్రీను , మహిళా భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోడేబోయిన రవి

**బూర్గంపహాడ్,అక్టోబర్ 03 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక కోయగూడెం గ్రామంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పూల బతుకమ్మ సంబరాలు కోయగూడెంలో శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా సోమవారం 8వ రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణ అమ్మవారిని సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు కోడే బోయిన రవి పటేల్ రమణ దంపతులు దర్శించుకుని పసుపు, కుంకుమ, గాజులు, పూవులు, పండ్లు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం శ్రీ దుర్గా దేవి కమిటీ సభ్యులు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం కమిటీ సభ్యులతో కలిసి రవి పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాక్షాత్తు శంకరుడు కే బిక్షం ఇచ్చిన మహాతల్లి పుట్టుక నుండి మరణం వరకు వారి వారి కర్మాన్సారంగా ఇది అర్థమైతే జీవితం కృతజ్ఞతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వైరాలో పొంగులేటి పర్యటన

### పలు కుటుంబాలకు పరామర్శ

**వైరా అక్టోబర్ 03 (విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం వైరాలో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన షేక్ సైదులు, దూదిపాళ్ల స్వరాజ్యంల కుటుంబాలను పరామర్శించారు. చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యటనలో భాగంగా పలు కుటుంబాలకు ఆర్థిక సహాయంను అందజేశారు. పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు దార శేఖర్, నాయకులు మిట్టపల్లి నాగి, కట్టా కృష్ణార్జునరావు, పనితి సైదులు, షేక్ రహీమ్, మోహన్రెడ్డి, చట్టా రామారావు, జాలాది రామకృష్ణ, పోట్రు మధు, మోదుగు లక్ష్మయ్య, మాదినేని లక్ష్మన్, తిరుపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దసరాను అందరూ సంతోషంగా జరుపుకోవాలి

- ఏసిపి వెంకటేష్

**ఏన్కూరు, అక్టోబర్ 3(విజయం న్యూస్):** దసరా పర్వదినాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కల్లూరు ఏసిపి వెంకటేష్ కోరారు. విజయాలకు ప్రత్యేకగా నిలిచే దసరా పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వాహకులు చెరువులు, కాలువల దగ్గర ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులను చెరువుల దగ్గరికి తీసుకురావద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. దసరా పండుగ సందర్భంగా ఏసీపీ వెంకటేష్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.




# బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 03(విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ బసప్ప క్యాంపు నందు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్



మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి బతుకమ్మ సంబరాలకు విచ్చేసి బతుకమ్మ వేడుకల్లో ఆడి పాడి బతుకమ్మ పాటలకు నృత్యము చేశారు. విజయదశమి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు...

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్చార్జులు:
కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించండి

- అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 3(విజయంన్యూస్):** ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్, ఖానాపూర్ హావేలి, ఖమ్మం నుండి నూతలపాటి సంజీవరావు, ఇంటి నెం. 1-548, 1-549 ల ఆన్లైన్ రికార్డు వివరాలు ఇప్పించుటకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం అమ్మపాలెం నుండి బ్రహ్మయ్య, సాయిబాబులు తమకు ఇవ్వబడిన ఆసైన్మెంట్ పట్టాభూములను ఇతరులు ఆక్రమించారని, వారినుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, తిరిగి తమకు ఇవ్వవలసినదిగా కోరగా, పరిశీలనకై తహసీల్దార్ను కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం కృష్ణాపురం నుండి బి.వెంకటేశ్వర రావు, తాను వికలాంగుడనని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ను చర్యలకై కలెక్టర్ ఆదే అధికారులు తల్లాడ మండలం మల్లవరం గ్రామ ప్రజలు, రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ నందు గ్రామ కంఠం కు సంబంధించిన స్థలం ఆక్రమణ విషయమై చర్యలకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తనిఖీ చేసి, చర్యలు చేపట్టవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం ఖాజీపురం నుండి దాసోహం మల్లికార్జున రావు, తాను వికలాంగుడినని, మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు, అవసరం వున్నప్పుడు పని ఇవ్వడం, లేనప్పుడు తీసివేయడం చేస్తున్నట్లు, కళాశాలలో రెగ్యులర్ వాచ్ మెన్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు, అట్టి పోస్టులో నియమించగలందులకు కోరగా, జిల్లా ఉపాధి కల్పనాధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రెపల్లెవాడ నుండి పగిడిపల్లి కిషోర్ బాబు, పగిడిపల్లి శ్రీకాంత్ లు దళితబంధు లబ్ది కొరకు కోరగా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని పరిశీలించి, చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం మోటమర్రి గ్రామం నుండి నంద్రు పురుషోత్తం తన ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్ లేదని నీరు రావడం లేదని చర్యలకై కోరగా, ఇఇ మిషన్ భగీరథ కు వెంటనే చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్



ఆదేశించారు. తిరుమలాయపాలెం నుండి ఆలేటి చంద్రకళ, తన భర్త చనిపోయినట్లు, వితంతు పెన్షను మంజూరుకు కోరగా, డిఆర్డీవో కు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామం నుండి తిప్పిరెడ్డి నిర్మల, తనకు సర్వే నెం. 21/9/3/ఆ లో 28 న్నర గుంటల భూమిని నిషేధిత జాబితాలో చేర్చారని, కావున తొలగించిగలందులకు కోరగా, ధరణి ఓఎస్టీ ని పరిశీలించి చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని చిన్న వెంకటగిరి నుండి వి. ధనమ్మ సర్వే నెం. 272 లో గల ఇంటిని ప్రభుత్వ ఉత్తర్వు 59 ప్రకారం క్రమబద్ధీకరణకు కోరగా, ఆర్డీవో ను పరిశీలించి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- 94 మందికి రూ. 36.55 లక్షల విలువ గల చెక్కులు అందజేత

**ఖమ్మం:** ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు లాంటి వ్యక్తి తెలంగాణ సీఎం కేసీఆర్ అని డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం అభిప్రాయపడ్డారు. తెలంగాణాలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా కుటుంబ సభ్యునిలాగా నేనున్నాని భరోసా ఇస్తూ.. ఎల్లప్పుడూ కెసిఆర్ అండగా ఉంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు శ్రమిస్తున్న కెసిఆర్ కు అన్ని వేళలా ప్రజలు అండగా ఉండాలన్నారు.



సీఎం కెసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ టి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేతృత్వంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రయత్నిస్తున్నారని కూరాకుల పేర్కొన్నారు. ఖమ్మం నగరం జూబ్లిపురలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో సోమవారం మధిర నియోజకవర్గంలోని బోనకల్, చింతకాని, మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం తో పాటుగా ఖమ్మం రూరల్, డోర్నకల్, ఖమ్మం కార్పొరేషన్, కొత్తగూడెంకు చెందిన 94 మంది లబ్ధిదారులకు రూ .36.55 లక్షల చెక్కులను అందజేశారు . రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూరాకుల నాగభూషణం, రోటరీ క్లబ్ ఛైర్మన్, శ్రేష్ఠ హాస్పిటల్ ఎండీ కిలారి సునీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధిదారులకు ఎక్కువ మొత్తంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందేలా కృషి చేస్తున్నారన్నారని, రాబోవు రోజుల్లో కూడా ఎంపీ నామ చొరవతో సీఎం కేసీఆర్ ద్వారా మరింత మంది లబ్ధిదారులకు చెక్కులు అందేలా కృషిచేస్తారని తెలిపారు . రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ నామ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడు నియోజకవర్గాల్లోని పేద, మధ్యతరగతికి చెందిన లబ్ధిదారులకు నిరంతరాయంగా ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం కొనసాగడం అభినందనీయమన్నారు. ఇందుకోసం ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేసి వారి ద్వారా బాధితులకు న్యాయం చేకూరుస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందజేస్తున్నారన్నారు. ఈ విషయంలో ఎంపీ నామ కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైరా జడ్పీటీసీ డాక్టర్ నంబూరి కనకదుర్గ, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, చింతకాని ఎంపీపీ కొప్పూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల పార్టీ నాయకులు మీగడ శ్రీను, పసుపులేటి వెంకటేశ్వర్లు, బంకా మల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య కొణిజర్ల మండల పార్టీ నాయకులు పోట్ల శ్రీను, పోగుల శ్రీను, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు చేరుకుమల్లి రవి, మేడేపల్లి సర్పంచ్ సామినేని రమేష్, సొసైటీ చైర్మన్ పొట్రు ప్రసాద్, యడవల్లి ఉపసర్పంచ్ పాషా, మేడేపల్లి గ్రామ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు మాతంగి వెంకటదాసు, గుణగంటి సతీష్, ఎంపీటీసీ రాంబాబు, మల్లేపల్లి శంకర్, చావా శరత్ తో పాటు పలు మండలాల టీఆరెఎస్ నాయకులు శరత్, పచ్చా సీతారామయ్య, దనియాకుల చిన్నవీరాస్వామి, తన్నీరు రవికుమార్, ఎంపీటీసీ చెరుకుపల్లి బిక్షం, మోరం పాపారావు, కొత్తపల్లి నాగార్జున, మోర పాపారావు, తాటికొండ ఉపేంద్ర, బంధం నాగేశ్వరరావు, రెడ్డిబోయిన ఉద్దండు, యనమద్ది శ్రీనివాస రావు, పర్సగాని సీతారామయ్య, వీర నారాయణ, నామ రాజేష్, సర్పంచ్ తొండపు వేణు, దుగ్గిబోయిన నాగయ్య, వాకాదాని కోటేశ్వరరావు, నారపాటి రమేష్, నామ సేవాసమితి బాధ్యులు పాల్వంచ రాజేష్ , చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, మునిగంటి భార్గవ్ తదితరులు నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

**కామేపల్లి అక్టోబర్ 03 (విజయం న్యూస్):** భార్యాభర్తల మధ్య కుటుంబ తగాదాలతో భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రానందున కామేపల్లి మండలం ముచ్చర్ల



గ్రామానికి చెందిన బొడ్డుపల్లి ఉపేందర్ (28) గత ఐదు రోజుల క్రితం పురుగుల మందు సేవించిగా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించి సోమవారం మృతి చెందినట్టు స్థానిక ఎస్సై ఏ.కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని అన్న బొడ్డుపల్లి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఖమ్మం జిల్లా ఏ.ఐ.టి.యు.సి.
# ఉపాధ్యక్షుడిగా..వేము రాంబాబు

**కల్లూరు అక్టోబరు 03 (విజయం న్యూస్):** ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 22వ మహాసభ ఆదివారం నేలకొండపల్లిలో జరిగింది.ఈ మహాసభలో కల్లూరు



మండలం పెద్దకోరుకొండీ గ్రామానికి చెందిన వేము రాంబాబును జిల్లా ఉపాధ్య క్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు తెలిపారు. కల్లూరు మండలంలో అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఏఐటియుసి బలోపేతా నికి నిరంతరం పనిచేస్తున్న వేము రాంబాబు ను ఎన్నుకోవడం పట్ల కల్లూరు మండలంలోని వివిధ వర్గాల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లా డుతూ!! జిల్లా కమిటీ నా మీద నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు,రాష్ట్ర కార్యదర్శి భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరసింహరావు లకు కృత జ్ఞతలు తెలిపారు.రానున్న కాలంలో కల్లూరు ప్రాంతంలో కార్మిక వర్గ సమస్యలపై శక్తివం చన లేకుండా పని చేస్తానని తెలిపారు.

## ధూళిపాళ్ల స్వరాజ్యంకు
# నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

**వైరా అక్టోబర్ 03 (విజయం న్యూస్):** వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో సీనియర్ రాజకీయ నాయకుడు ధూళిపాళ్ల నాగేశ్వరరావు తల్లి ,దిశ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జునరావు అత్త దూళిపాళ్ళ స్వరాజ్యం అనారోగ్యంతో




మరణించారు విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ వైరా వచ్చి దూళిపాళ్ళ స్వరాజ్యం భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించిన వారిలో మేదరమెట్ల శ్రీనివాస్ రావు, మాదినేని ప్రసాద్,మేడురి రామారావు, కరుకొండ బోస్,వల్లేపు రాము,నల్లబోలు వెంకటరెడ్డి,వీర బాబు యాదవ్,నల్లగొండ నాని నల్లమోతు లక్ష్మి నారాయణ బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- **బతుకమ్మ సాక్షిగా మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.**
- **ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ**

**వైరా అక్టోబర్ 03 (విజయం న్యూస్):** మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, పురుషులతో సమానంగా ఎదగనివ్వాలని, బ్రతకనివ్వాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి (ఎజి)లో ఆదివారం రాత్రి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, నేటి సమాజంలో మహిళలపై అత్యాచారాలు, శారీరక, మానసిక వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ సాక్షిగా ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవిస్తామని, మహిళల భద్రతకు భరోసా కల్పిస్తామని ప్రతిన పూనాలని కోరారు. బ్రతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను పుట్టనిదాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి, కార్యదర్శి గుడిమెట్ల రజిత, చావా కళావతి, కొంగర ఉషా, భూక్యా విజయ, కొంగర లక్ష్మీ కాంతమ్మ, తన్నీరు మంగమ్మ, చిరుమామిల శకుంతల, చిరుమామిల సునీత, గన్నంమనేని విజయ, పోటు నాగమణి, చెరుకూరి నాగులు, కొంగర విమల,




దేవబత్తిని అపర్ణ, కొమ్మినేని లీలమ్మ, బుగ్గినేని నాగమణి, దేవబత్తిని సరస్వతి, కొంగర రమ, దేవబత్తిని పుల్లమ్మ, భుక్యా ఉషా, బండారు మేఘన, బండారు సింధు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలను అవమానించిన ముఖ్యమంత్రి...

- **ముఖ్యమంత్రికి వీఆర్ఏలను అవమానించడం సరికాదు.**
- **వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.**
- **ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు రూరల్ అక్టోబర్ 3 (విజయం న్యూస్):** ముఖ్యమంత్రి వీఆర్ఏ ల ను అవమానించడం సరికాదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులో ని వీఆర్ఏల దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 22 వేల మంది విఆర్ఏలు ప్రభుత్వం తమకు హామీ ఇచ్చినటువంటి పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత 71 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన కి వచ్చిన సందర్భంగా వీఆర్ఏల సంఘం నాయకులు సమస్యలను ముఖ్యమంత్రి కి చెప్పుకుందామని వెళ్లి ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇస్తే వినతిపత్రాన్ని విసిరి ముఖాన కొట్టి, ఏం తమాషా చేస్తున్నారా, డ్రామాలాడుతున్నా రా అని బెదిరించడం, అవమానించడం దుర్మార్గమైన చర్య అన్నారు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయమని మిమ్మల్ని



అడగకపోతే ఎవరిని అడగాలి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల జీతాలు ముఖ్యమంత్రి జీతాలు లక్షలు లక్షలు పెంచుకోవచ్చు ప్రజాధనాన్ని లూటీ చేయవచ్చు కానీ, చాలీచాలని వేతనాలతో బ్రతక లేక పోతున్నాం. మా జీతాలు పెంచండి, మీరు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని వీఆర్ఏ లు అడగడం నేరమా, వారు అంటే ఎందుకు అంత అసహనం అని ప్రశ్నించారు.

ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మీకు ఇది తగదన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

- **పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు**
- **అమ్మవారి విగ్రహాల మండపాల సందర్శన**

**కొత్తగూడెం:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తగూడెం పట్టణ కేంద్రంతో పాటు ఇంద్రాకాలనీ, మార్కెట్ ఏరియా, దమ్మపేట



సెంటర్, బొల్లేరుగూడెం, సూరారం, పాల్వంచ, పాండురంగాపురం తదితర ప్రాంతాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. దేవి నవరాత్రుల ఉత్సవాలకు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలందరినీ సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదాలతో సత్కరించారు. అదేవిధంగా ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో





గాయపడిన వారిని పలువురిని, అనారోగ్యంతో బాధపడుతున్న కొందరిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పొంగులేటి హాజరయ్యారు.